అన్ని పరీక్షల్లోను విజయం సాధించి రాకుమారి హృదయాన్ని దోచుకున్న అతను పెళ్ళికి గడువు అడిగాడెందుకు?

కె.వి.యస్ కుమార్ కథ

# మంచుకోట రహస్యం

ఆ రోజు కొంకణ రాజ్య రాజధానీ నగరమైన వ్యాఘ్రపురి చాలా సందడిగా వుంది.

కొంకణ రాజ్యాధీశుడు చంద్రపాలుడు. ఆయన ఏకైక కుమార్తె వైజయంతీదేవి. కొంకణ రాజ్యానికి చుట్టుపక్కల రాజ్యాలన్నిటి పైకీ సంపన్న రాజ్యమని పేరున్నది. చంద్రపాల మహారాజు పాతికేళ్ళ పరిపాలనలో రాజ్యంలో శాంతి భద్రతలు, సుఖసౌఖ్యాలు, భోగభాగ్యాలు తిష్ఠవేశాయి.

ప్రతి విషయంలోనూ శ్రద్ధ వహిస్తూ తరచూ మారువేషాల్లో రాజ్యమంతటా సంచరిస్తూ ప్రజల కష్టసుఖాలు తెల్సుకుంటూ తదనుగుణంగా పరిపాలనను నవరిస్తూ ప్రజల పాలిటి దేవుడన్పించుకున్నాడు చంద్రపాల మహారాజు.

అటువంటి సచ్ఛీలుడి ఏకైక కూతురు వైజయంతీదేవి పుట్టినరోజు పండుగ ఒక వ్యాఘ్రపురికే వేమిటి? కొంకణరాజ్యానికే పండగ!

ఈ పండగ గత పదిహేడు సంవత్సరాలుగా కొనసాగుతోంది. గత సంవత్సరమే రాకుమారి యువరాణిగా పట్టాభిషిక్తురాలైంది.

ప్రతి సంవత్సరమూ రాకుమారి పుట్టినరోజు సందర్భంగా విలువిద్య, లలితకళల్లో ఏదో ఓ దాంట్లో పోటీ ఏర్పాటు చెయ్యబడుతోంది.

ఈ సంవత్సరం పోటీలో ప్రత్యేకత మరొకటున్నది. మల్లయుద్ధ పోటీ జరుగుతూ అందులో గెలుపొందిన యువ



కుడికి మరో మూడు పరీక్షలు జరుపబడుతాయి.

నెగ్గినవాడు ధీశాలిగా గుర్తింపబడతాడు. అంతేకాదు అందము, సౌకుమార్యము, పరాక్రమము, చాతుర్యము ప్రత్యేకాభరణాలుగా గల రాకుమారిని వివాహం చేసుకుని కొంకణ రాజ్యానికి మహారాజవుతాడు.

ఎందరికో ఆహ్వానాలు వెళ్ళాయి.

కళింగ రాజ్యం నుండి వీరమల్లు వచ్చాడు.

* * *

వీరమల్లు సమరోత్సాహంతో జబ్బలు చరుచుకుంటున్నాడు. విజయోత్సాహంతో దిక్కులు చూస్తున్నాడు. వాడి 'వాడి' చూపులు అందర్నీ సవాలు చేస్తున్నాయి.

అప్పటికి ఐదుమంది వీరులు వీరమల్లు చేతిలో పరాజయం పొందారు. మహారాజు డీలా పడిపోయాడు. ఆయన కనుకొలుకుల్లో నీటిబిందువులు తళుక్కుమన్నాయి.

అది గ్రహించాడు మంత్రి మేధానిధి. నెమ్మదిగా లేచాడు. ఆయన వదనం చిరుగాంభీర్యాన్ని పులుముకున్నది.

మొదటి నుండీ మన రాజ్యం పరాక్రమానికీ, లలితకళలకూ పుట్టినిల్లు. ఇందులో బలశాలులున్నారు. బుద్ధిశాలురున్నారు. వీరులున్నారు. ధీరులున్నారు... ఈ మౌనం మన ప్రతిష్ఠకే తీరనిమచ్చ. మనరాజ్యం ధనబలంలోనే కాదు బుద్ధిబలంలోనూ సుసంపన్నమైనదే! చూస్తారేం? రండి వీరమల్లును ఓడించండి...

అయిదు లిప్తలు భయంకర నిశ్శబ్దంతో గడిచాయి.

ఎవ్వరూ ముందుకు రాలేదు!

మహారాజు నవనాడులూ క్రుంగిపోయాయి. అయిపోయింది. తన రాజ్యభవిష్యత్తూ ప్రత్యేకతా మంటగలిసే సమయం ఆసన్నమైంది. అపార మేధా సంపత్తి, అచంచలమైన పరువూ ప్రతిష్ఠలు — ఈ రాజ్యం తాలూకువి. మరి కొద్ది సమయంలోనే పరరాజ్యం పాలు కానున్నాయి. మల్లయుద్ధ వీరుల్ని కన్న దేశంగా కేవలం కొన్ని గంటల్లోనే కళింగరాజ్యం పేరొందబోతోంది!

వెంకట దేశపు మల్లయుద్ధ విశారదులందరూ ఏమయ్యారు? వలస పోయారా? మూగపోయారా?

...వీరమల్లు వ్యంగ్యాట్టహాసంతోబాటు "అయితే వీరమల్లు విజయాన్ని వెంకట రాజ్యపు ఓటమిని అందరూ అంగీకరించినట్టేనా?" అన్న వ్యంగ్యోక్తులు మహారాజు ఆలోచనా స్రవంతిని భంగపర్చాయి.

కనురెప్ప మూసి తెరచినంత కాలం నిశ్శబ్దం... అంతే...

"... లేదు... !!" అన్న శబ్దం దిక్కులు పిక్కటిల్లేలా అక్కడ గుమిగూడిన వేలాదిమంది పౌరుల మధ్య నుండి దూసుకొచ్చింది.

అన్ని జతల కళ్ళూ అటుకేసి తిరిగాయి.

"... ఈ నేత్రానందుని బొందిలో ప్రాణమున్నంత వరకూ సువిశాల వెంకట రాజ్య పవిత్ర గౌరవ ప్రతిష్ఠలు పరరాజ్యం పాలుకావడానికి వీలులేదు. వీరమల్లూ! నా జబ్బల బలం చవిచూసి ఆ తర్వాత జబ్బలు చరుచుకో..." అన్న గర్జనతోపాటు ఓ యువకాకారం జనం మధ్యనుండి దూసుకొచ్చింది.

ఆరడుగుల విగ్రహం! అందమైన చురుకైన వదనం!! నడకలో అదో రకమైన

ఠీవి!! ఆకృతిలో అనిర్వచనీయమైన ఆకర్షణ!

"నువ్వెవరోగానీ నేత్రానందుడివి కాదు నాయనా! నా పాలిటి హృదయానందుడివి!" అనుకున్నాడు మహారాజు చెమ్మగిల్లిన కనులతో.

* * *

ఆబాలగోపాల హర్షధ్వాన వీచికలు మధ్య నేత్రానందుడు వీరమల్లును అవలీలగా ఓడించాడు. మహారాజు మదిలో అమృతధారలు కురిశాయి. ఆనందాశ్రుధారలు కురిపిస్తూ ఆప్యాయంగానే నేత్రానందుని కౌగలించుకున్నాడు.

తర్వాతి మూడు పరీక్షల్లో మొదటిది లక్ష్య భేదం.


లక్ష్యభేదన విద్యాప్రదర్శన అనన్య సామాన్యమైనది. ఎప్పుడో ద్వాపరయుగంలో కురుపాండవుల బాల్యదశలో ద్రోణాచార్యుని పరీక్షలో పాండవ మధ్యముడొక్కడే సాధించిన విద్య అది! ఆ విద్యా ప్రదర్శనలో కిరీటి ద్రోణునికి ప్రియశిష్యుడై కూచున్నాడు కూడ!

అప్పట్నుంచి – కొన్ని వేల సంవత్సరాల తర్వాత మళ్ళీ ఇప్పుడు కేవలంరెండవసారి మాత్రమే!

రెండవ పరీక్ష కూడ అలాంటిదే! ఇది లలితకళల్లో ప్రధానమైన సంగీతానికి సంబంధించింది.

శిలాద్రవ గాంధర్వం!! దీనికి **పాషాణ** జలీభూత గానమనే పేరు కూడ వున్నది. అయితే దీని అసలుపేరు గుండక్రియా గానం! ఈ గానం శ్రీరామభక్తుడు చిరంజీవి అయిన వాయునందనుడికి తప్ప తుంబుర నారదులక్కూడా తెలీదని ప్రతీతి!

ఎప్పుడో ఎక్కడో మారుతిని ఉపాసించి ప్రసన్నం చేసుకుని ఆ మహానుభావుడి ద్వారా గ్రహించిన ఏ మహాత్ముడికో తప్ప ఆ మహాత్ముడికి శిష్యులైతే తప్ప – ఎవ్వరూ నేర్చుకోలేదు. అటువంటి అద్వితీయ గానవిద్య అది!!



... ఇంతటి క్లిష్టమైన పరీక్షల్ని వైజయంతీదేవి రూపొందిస్తున్నప్పుడు మహారాజు చంద్రపాలుడు నిశ్చేష్టుడయ్యాడు. అన్ని విద్యలు నేర్చుకున్న యువకుడు, ఇంతటి లలితకళా పిపాసి తన అల్లుడుగా ఈ జన్మలో తను

చూసుకోగలడా అన్న అనుమానం పొడచూపిందాయన మనసులో.

సూక్ష్మగ్రాహి అయిన రాకుమారి తండ్రి దిగులును ఇట్టే పసిగట్టేసింది.

"... నాన్నగారూ! మీ కూతుర్ని మించినవారు ఈ భువిపై ఉండకూడదనే సంకల్పంతో నాకు పదహారు వసంతాలు పూర్తయ్యేనాటికే అరవైనాలుగు కళల్లోనూ విష్ణాతురాల్ని చేశారు. మీ మహోవాంఛే నాకు ఆశీర్వాదమైంది. మీ ప్రోత్సాహమే నాలో ఉత్సాహ జ్యోతులు వెల్గించింది... మీ ఆశయాని కనుగుణంగా రూపొందాను.

నాకు భర్తగా రాబోయే వ్యక్తి — నా భర్తగా, కొంకణ రాజ్యప్రభువుగా మన ప్రజలను పాలించే కన్న తండ్రిగా — నాకన్నా సర్వత్రా అధికుడై వుండాలి. అలాంటి వ్యక్తి లభించనినాడు — యువరాణి వైజయంతీదేవి మీ తదనంతరం ఈ రాజ్యానికి అవివాహితగానే మహారాణి అవుతుంది..."

వీణానాదం వంటి వైజయంతి పలుకుల్లో వివరించలేనంత గాంభీర్యం వున్నది. మారుపలుక లేకపోయాడు చంద్రపాలుడు.

...గుండ క్రియాగానమంటే... ఒక నిలువెత్తు కఠినశిల కెదురుగా కూర్చుని ఆ రాగంలో ఆలపించాలి.ఆ రాగ ప్రభావంతో ఆ శిల కరిగి ద్రవమై శిలాద్రవంగా ప్రవహించాలి.

ఇక మూడవ పరీక్ష.

మూడవ పరీక్షలో ఐదు ప్రశ్నలు...

ఆ అయిదు ప్రశ్నల్లో కూడా...

* * *

మహారాజు చంద్రపాలుడు ఆశ్చర్యానందాల నుండి తేరుకోలేకున్నాడు. అతనికిదంతా కలా నిజమా అన్పిస్తున్నది... లేకపోతే మరేమిటి? ఎప్పుడు ద్వాపర యుగంలో శ్వేతవాహనుడు సాధించిన లక్ష్య భేదనాన్ని, పవిత్ర పవనాత్మజుడు తప్ప మరెవ్వరూ ఎరుగని గుండక్రియా గానాన్ని నేత్రానందుడు సాధించి భళిభళి అనిపించుకున్నాడు.

తన కుమార్తెను — అరవై నాలుగు కళల్లో ఆరితేరి — అపూర్వ గుణసంపత్తిలోనూ అపార మేధా సంపత్తిలోనూ అద్వితీయ బుద్ధి కుశలతలోనూ ఆరితేరి — అందంలో సౌకుమార్యంలో అసాధారణమై అలరారుతారన్న తన గారాల కూతురు మొదటి రెండు క్లిష్ట పరీక్షల్లోనూ నేత్రానందుడు విజయం సాధించా డు.

అటువంటి మహోన్నత వ్యక్తి, యువకుడూ, అందగాడూ తన రాజ్యంలో ఒక సారుడు అన్న గర్వం ఒకవైపూ, తన బంగారుబొమ్మకు తగిన ఉజ్జీగా తన తదనంతరం సింహాసనాన్నధిష్ఠించి ప్రజానురంజకంగా పరిపాలించగల సమర్థుడు దొరికాడన్న ఆనందం, మరోవైపూ ఆయన

హృదయాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

తృప్తిగా గుండెలపై చెయ్యి వేసుకున్నాడు మహారాజు.

* * *

''మొదటి ప్రశ్న...'' వీణ మీటినట్టుగా అన్నది రాకుమారి వైజయంతి.

''సిద్ధంగా వున్నాను యువరాణీ!'' వినయంగా అన్నాడు నేత్రానందుడు.

''అనుభవిస్తోన్న సుఖంలో అనుభవానికి రాని సుఖం ఏది?''

''నిద్ర!''

''ఎలా చెప్పగలరు?''

''నిద్ర పోతున్నప్పుడు అనుభూతిని ఆ సమయంలో స్వయంగా అనుభవించలేంగా!''

'సరైన సమాధానం' అన్నట్టుగా తల పంకించింది రాకుమారి

''సృష్టిలో తీయనిదీ — సృష్టిలో చేదైనదీ ఏది?''

''స్త్రీ తాలూకు ప్రేమ!''

''వివరించండి!...''

''సృష్టిలో రసికులూ వున్నారు. సర్వసంగ పరిత్యాగులూ వున్నారు. స్త్రీ ప్రేమను మొదటి వర్గంవారు తీపిగా భావించి స్వీకరిస్తే రెండో వర్గంవారు చేదుగా భావించి విసర్జిస్తారు...''

యువరాణి పెదవులపై మందహాస రేఖలు విచ్చుకున్నాయి.

''మూడవ ప్రశ్న. అన్నింటికీ ఆధారమైనదీ, దేనికీ ఆధారంకానిదీ తనకంటూ ఏ ఆధారమూ లేనిదీ ఏది?''

''ఆత్మ!... వివరిస్తాను. అంతటా వ్యాపించి ఉండడంవల్ల అన్నింటికీ ఆధారమైనది. ఆత్మ నిరాకారమైనది గాబట్టి దేనికీ ఆధారం కానిది. స్వయం చేతనం కావడంవల్ల తనకంటూ ఏ ఆధారం లేనిది...''

రాకుమారి హృదయ నందనంలో మరోసారి వసంతోదయమైంది.

''నాల్గవ ప్రశ్న! వస్తూంటే పోయేదీ పోతుంటే వచ్చేదీ వస్తూపోతూ వున్న రాకపోకలు లేనిదీ రాకనూ పోకనూ కలిపేది ఏది?''

''దారి!... ముందుకొచ్చే కొద్దీ వెనక్కి పోతుంది. ముందుకు నడుస్తోన్నప్పుడు వెనకబడుతుంది. ఎందరు నడుస్తోన్నా తనకు మాత్రం రాకపోకల్లేకుండా తటస్థంగా ఉండిపోతూంది. వచ్చేవాళ్ళను



## మాటల్లేవ్

రామనాథానికి వాళ్ళావిడ దగ్గర్నుండి ఉత్తరం వచ్చింది. కవరులో తెల్లకాయితం తప్ప మరేమీ లేదు.

''అదేమిటోయ్ మీ ఆవిడ అలా తెల్లకాయితం పంపించేసింది'' ఆశ్చర్యంగా అడిగాడు జగన్నాథం.

''అలిగి పుట్టింటికి వెళ్ళిందిలే. నాకూ, దానికీ మాటల్లేవ్'' తాపీగా చెప్పాడు రామనాథం.

—ఐ.వెంకటప్పయ్యశర్మ (నర్సారావుపేట)

పోయేవాళ్ళనూ కలుపు తుంది...''

వైజయంతి విశాల నయనాలు అర్థనిమీలితాలయ్యాయి..

''అయిదవ చివరి ప్రశ్న...'' ఆమె పెదవులు అంతులేని ఆనందంతోనూ అంతుపట్టని ఉద్వేగంతోను అతనిపట్ల ఆరాధనా భావం చేతనూ స్వల్పంగా కంపిస్తున్నాయి. బలవంతంపై తమాయించుకుంది.

''... కొందరికి ఇష్టమైనది కొందరికి కష్టమైనది అన్నింటినీ ఒకేలా చూపేది వెలుగులో చూడలేనిదీ, త్రిగుణాల్లో ఒకటైనదీ...''

''చీకటి!...'' వెంటనే అందుకున్నాడు వేత్రానందుడు. ''జార చోరులకు అనుకూలమైనది కాబట్టి వాళ్ళు చీకటిని ఇష్టపడతారు. శిశువులకూ, వృద్ధులకూ చీకటి చిరాకు తెప్పిస్తుంది గాబట్టి వాళ్ళకి కష్టమైనది. చీకట్లో ఏదైనా నల్లగానే కన్పిస్తుంది కాబట్టి అన్నింటినీ ఒకేలా చూపుతుంది. వెలుగున్న చోట చీకటుం డదు కాబట్టి వెలుగులో చూడలేనిది... తమస్సత్వ రజోగుణాల్ని త్రిగుణాలంటారు. అందులో మొదటిదే తమస్సు... తమస్సు అంటే చీకటేగా!''

... యువరాణి బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కాయి.

వేత్రానందుని వదనంలో విజయగర్వం తాండవమాడింది.

మహారాజు పిడికెడు గుండెలో కొండంత తృప్తీ ఆనందమూ గోచరించాయి.

''భళా వీరా! వీరుడవూ, ధీరుడవేకాదు. విజ్ఞానఖనివని కూడా నిరూపించుకున్నావు. నా కుమార్తె హృదయం సామ్రాజ్యానికి చక్రవర్తివై కొంకణ రాజ్యానికి మహారాజువై భాసిల్లు నాయనా!! రేపే పురోహితుణ్ని సంప్రతించి ముహూర్తం పెట్టిస్తాను...'' విందుగా అన్నాడు మహారాజు.

''మహారాజా! ఒక్క విన్నపం...'' వినయంగా అన్నాడు వేత్రానందుడు.

* * *

పున్నమివెన్నెల ప్రకృతిని పులకింప జేస్తోంది. చల్లని పిల్ల తెమ్మెరలు మేనుసోకి చక్కిలిగింతలు పెడుతున్నాయి. కోయిల కుహూకుహూలతో జీవితమే పులకించి పోతోంది.

కానీ వాటన్నిటినీ రాకుమారి వైజయంతీదేవి హృదయం ఆస్వాదించే స్థితిలో లేదు. ఆమె వేత్రానందుని ఎడబాటు భరించలేక పోతోంది. మనసులోని కోరికలన్నీ కుసుమాలుగా మార్చిన మాలను అతని కంఠసీమ నలంకరించే తరుణంలో అడ్డుపుల్ల వేశాడు. రసరాజైన రతిరాజును తనపై ఉసిగొల్పి తను మాత్రం తప్పుకున్నాడు.

తనకేదో దీక్ష వున్నదని అది పూర్తయ్యాక వివాహం చేసుకుంటానని కొన్ని రోజులు గడువు కావాలనిచెప్పి మహారాజుని ఒప్పించి హిమాలయాలకు వెళ్ళిపోయాడు. తిరిగి ఎప్పుడు వచ్చేదీ చెప్పలేదు.

అతడు తిరిగొచ్చే వరకూ తను అతనికోసం తపస్సు చెయ్యాలి!

ఎంత తమస్సయినా తమస్సే! కాకపోతే మరేమిటి! తొలి చూపులోనే మరులు కురిపించాడు. ఒక్కో పరీక్షా నెగ్గుతూ తన పాలిటి చెరకు వింటి వేలుపయ్యాడు. తీరా దగ్గరయ్యే సమయమాసన్న మయ్యేసరికి దూరమయ్యాడు.

ఈ ఎడబాటు తాత్కాలికమే అయినా ఎంత బాధాకరం? ఈ బాధ ఎంత బాధాకరమైనా ఎంత తీయదనం!

అంత దీక్ష వున్నవాడు ఈ పరీక్షలో ఎందుకు పాల్గొనాలి? వరుసగా పరీక్షలన్నింటిలోనూ విజయం ఎందుకుసాధించాలి? తన కంట ఎందుకు పడాలి?... తన మనసువెందుకు దోచుకోవాలి? తన హృదయ నందనంలో పిల్ల తిమ్మెరై ఎందుకు విహరించాలి?

...భౌతికంగా తూగుటూయెలపై కూర్చొని మానసికంగా ఊహల ఊయెలపై విహరిస్తోన్న వైజయంతి హఠాత్తుగా తన కళ్ళెదుట కన్పించిన ఆకారాన్ని చూసి విస్తుపాటు చిత్తరువులా మారిపోయింది. అంతే.

వెంటనే భయంకరమైన కేకవేసి స్పృహ తప్పిపోయింది.

అంచెలంచెలుగా ఆ వార్త చంద్రపాల మహారాజు చెవిని సోకింది. హుటాహుటీన ఉద్యానవనానికి పరుగు తీశాడు.


రాకుమారి ముఖంలో భయవిహ్వలత ప్రస్ఫుటంగా ద్యోతక మవుతోంది. చెలికత్తెలు కంగారుగా సపర్యలు చేస్తోన్నారు.

మహోగ్రుడయ్యాడు మహారాజు.

చెలికత్తెలు వణికిపోతూ జరిగిన విషయం చెప్పారు.

'—ఒక భయంకరమైన రాక్షసాకారుడు ఉద్యానవనంలో చొరబడ్డాడు. అతడి ఆకృతి అతిభీకరంగా వుంది. మామూలు మనిషికిరెట్టింపు ఎత్తులో చేటంత ముఖం. నారింజఫలాల ప్రమాణంలో కనుగుడ్లు, తలపై మూడు కొమ్ములు, గెడ్డం కింద

## కుక్కను కరిచిన కర్టిస్



కుక్క కాటు అంటే అందరికీ భయమే! అయితే మసాచుసెట్స్‌కు చెందిన వారెన్ కర్టిస్ అనే వ్యక్తి వందడాలర్ల బెట్‌కోసం ఓ కుక్క చెవిని నోటితో కొరికాడట ఈ మధ్యనే! దాంతో ఆ కుక్క చెవి అతడి నోటిలోకి ఎంచక్కా వచ్చేసిందట. తాను పని చేస్తున్న గ్యారేజి యజమాని జాన్ థామస్‌తో పందెంకట్టి గెలిచాడట కర్టిస్. అయితే విషయం తెలిసికొన్న పోలీసులు రంగంలోకి దిగి, విచారణ జరిపి కర్టిస్‌కు ఆరు సంవత్సరాల జైలు శిక్ష, 250 డాలర్ల జరిమానా విధించారట!

అంటే జంతువులన్నీ బాధించిన నేరానికి అతడికీశిక్ష పడిందన్నమాట! పాపం... కర్టిస్! వంద డాలర్లకు కుక్కుర్తిపడి... కటకటాల వెనుకకు పోయాడు కదా!

జూపిటర్

చాకులా మొనదేలిన భయంకరమైన దంతం — వంటి నిండా దట్టమైన రోమాలు!'

అయితే ఆశ్చర్యం ఏమిటంటే ఆ భీకరాకారం యువరాణికి హాని చెయ్యాలని ఏ మాత్రమూ ప్రయత్నించలేదు సరికదా ఆమెతో ఏదో చెప్పాలని తహతహలాడింది. కానీ రాకుమారి పడిపోవడంతో బాధగా నుదురు కొట్టుకుని పెద్దపెద్ద అంగలతో వడివడిగా వెళ్ళిపోయింది.

... అయితే మహారాజు ఈ కథను నమ్మలేదు. కట్టుకథగా భావించి మరింత ఉగ్రుడై 'కట్టుకథ అల్లి' చెప్పిన చెలికత్తెలందరినీ ఖైదు చేయించాడు.

ఆస్థాన జ్యోతిష్కులు రప్పించబడ్డారు. గంటల తరబడి బుర్రలు బద్దలు కొట్టుకున్నా ఏమీ చెయ్యలేకపోయారు.

వారిలోని విష్ణుశర్మ అనే జ్యోతిష్కుడు "మహారాజా..." అన్నాడు సంశయంగా. అతడు అంజనం వేయడంలో సిద్ధహస్తుడు.

ఉత్కంఠతో చూశాడు మహారాజు.

"నావద్ద ఒక దివ్యాంజనం ఉంది. దాని సాయంతో..."

"వివరించాల్సిన పనిలేదు. మీరు ఎన్ని చెయ్యగలిగితే అన్నీ చెయ్యండి. ఆ భయంకరాకారుడెవరో అమ్మాయికి వాడి దర్శన మివ్వడంలో గల అంతరార్థం ఏమిటో తెల్సుకోండి..." అన్నాడు మహారాజు.

వెన్వెంటనే విష్ణుశర్మకు అన్ని సదుపాయాలూ కల్పించబడ్డాయి. అంజనం వేసి చూశాడు. అందులో కన్పించిన దృశ్యం చూసి నిర్ఘాంతపోయాడు విష్ణుశర్మ.

టెంకణ రాజ్య పొలిమేరల్లోని ఓ శిథిల శివాలయ ప్రాంగణంలో కూర్చుని అదేపనిగా విలపిస్తోన్నాడా భీకరాకారుడు.

* * *

ఇంకా విలపిస్తూనే వున్నాడా భీకరాకారుడు. కొన్ని ఘడియల తర్వాత ఏదో కృతనిశ్చయంతో నెమ్మదిగా లేచాడు. శిథిలాలయంలోకి వెళ్ళి బూజు, ధూళి పట్టివున్న శివలింగానికి నమస్కరించుకొని వడివడిగా నడవడం మొదలుపెట్టాడు.

అలా రాత్రనక పగలనక మూడురోజులు నడిచి ఓ పర్ణశాల చేరుకున్నాడు.

అది దయామిత్ర మహర్షి ఆశ్రమం! ఆ సమయంలో మహర్షి తపస్సమాధిలో వున్నాడు. ఆయన్ని ఎలా మేలుకొల్పాలో ఆ భీకరాకారుడికి బోధపడలేదు. దీనవదనంతో మహర్షి పాదాలచెంత చతికిలపడ్డాడు.

కాసేపటికి సాయం స్నానానికి చెరువుకెళ్ళిన మహర్షి పెంపుడు జంతువులు శ్వేతగజం, స్వర్ణహరిణం ఆశ్రమానికి తిరిగివచ్చి భీకరాకారుడిని చూసి హడలిపోయాయి.

శ్వేతగజ ఘీంకారంతో మహర్షికి తపస్సునుండి మెలకొవొచ్చింది. నెమ్మదిగా కనులు తెరిచాడు. ఆ సమయం కోసమే ఆత్రంగా కాచుకునివున్న భీకరాకారుడు దీనవదనంతో మహర్షి పాదాలపై పడిపోయాడు.

లిప్తకాలంపాటు మహర్షి భృకుటి ముడిపడింది. కళ్ళు మూసుకున్నాడు. ఆయన ముఖంలో చకచకా రంగులు మారాయి. కాసేపట్లో మబ్బులన్నీ విడిపోయాయి.

"లే నాయనా..." ప్రసన్నంగా

అన్నారాయన. "అంతా బోధపడింది. నీకు జరిగిన అన్యాయానికి విచా రిస్తున్నాను... విచారించకు. నీకు న్యాయం జరుగుతుంది. ప్రస్తుతం నీ గమ్యం మంచుకోట. ఇదిగో నా దండం దక్షిణ హస్తంతో స్వీకరించు. దీని ప్రభావంతో కనురెప్పపాటులో మంచుకోట చేరుకుంటావు. అక్కడినుండి భావి కార్యక్రమాన్ని రూపొందించుకో. అక్కడ ఎదురయ్యే చిత్ర విచిత్ర భయానక అవాంతరాలను ధయిర్యంగా ఎదుర్కో. నీ కార్యం పూర్తయ్యేలోగా మహారాజుతో, రాకుమారితో నేనక్కడికి చేరుకుంటాను..."

భీకరాకారుని వదనం ప్రఫుల్లమైంది. కృతజ్ఞతా సూచకంగా మహర్షి పాదాలను మరోసారి స్పృశించాడు. మహర్షి అందించిన దండాన్ని దక్షిణహస్తంతో స్వీకరించాడు.

వెంటనే అదృశ్యుడయ్యాడు.

* * *

హిమాలయాల మధ్య భాగంలో అతి ఎత్తయిన ప్రదేశంలో దిగాడు భీకరాకారుడు.

మంత్రదండం వెనుతిరిగి మహర్షిని చేరుకుంది.

ఒంటరిగా మిగిలిన భీకరాకారుడు పరిసరాలను శ్రద్ధగా గమనించాడు.


చుట్టూ మంచు! ఆకసం నుండి తెల్లని మంచు — పువ్వుల్లా నేల రాలుతోంది. ఎముకల్ని పిండి చేసే చలి!

నాలుగడుగులు ముందుకు నడిచాడు. మరో నాలుగడుగుల దూరంలో దాదాపు ఒకయోజనం వైశాల్యంగల ఒక తెల్లనికోట దర్శనమిచ్చింది.

అదే మంచుకోట!

చిత్రవిచిత్ర భీభత్స భయానక దుష్టశక్తులకు నిలయమది! భూతప్రేత పిశాచ శాకినీ ఢాకినీ భేతాళ కూశ్మాండ వైనాయక దళాలు అధినాయకులుగా వుంటూ నరపురుగు లోనికి చొరకుండా నిత్యమూ కాపాడుతుంటాయి.

సాధారణంగా అంతదూరం



ప్రయాణించి ఆ వాతావరణంలోనికి మనిషి ప్రవేశించడమే దుర్లభం. అథవా వచ్చినా అడ్డగించడం కోసం ఈ శక్తులు నిర్దేశించబడ్డాయి.

దయామిత్ర మహర్షిని, తన గురుదేవులు సూక్ష్మ శవణ మహర్షుల వారిని మనసారా తలచుకొని ముందు కదుగువేశాడు భీకరాకారుడు.

సింహద్వారాన్ని సమీపించాడు. మూసివున్న తలుపుపై తెరవడం కోసం చెయ్యి వేశాడు అంతే!

ఎవ్వరో బలంగా తోసేసినట్టుగా వెనక్కి విరుచుకు పడిపోయాడు.

మూసుకొని వున్న తలుపులోంచి ఓ విచిత్ర జంతువు దూసుకొచ్చింది.

అది — శరభసాళ్వం!

సింహం తలను పోలిన తల. ముక్కుమాత్రం డేగముక్కు. చింతనిప్పులవలె కణకణ మంటోన్న సన్నని కళ్ళు. మొత్తం మూడు కళ్ళు, అయిదు కాళ్ళూ వున్నాయి. మిగతా శరీరమంతా సింహంలా ఉంది. వాలం మాత్రం శూలంలా వుండి స్పర్శ తగిలితే చాలు శరీరంలోకి దూసుకుపోయేలా వుంది.

సింహగర్జన, డేగకూతల శబ్దాల్ని మేళవించిన వికృతస్వరంతో బిగ్గరగా అరుస్తూ భీకరాకారుడిపై బడిందది.

మంచువేల కావడంతో జర్రునజారి దాని మెడ దొరకపుచ్చు కున్నాడు భీకరాకారుడు. ప్రమాదం పసిగట్టిన శరభసాళ్వం తన పొడుగాటి తోకతో అతన్ని చుట్టేసింది. కొండచిలువను మించిన పట్టుతో నొక్కివేయసాగింది. ముక్కుతో భీకరాకారుడి కళ్ళు పొడవాలని చూస్తోంది.

అందుకవకాశం ఇవ్వకుండా మెడ పట్టు విడువకుండా భీకరాకారుడు తనను చుట్టు కున్న తోకభాగాన్ని గెడ్డంక్రింద వున్న పదునైన దంతంతో కోయడం మొదలెట్టాడు.

ఆ కోతవల్ల బాధ కలిగిన శరభసాళ్వం మరింత విజృంభించింది. అలా చాలాసేపు హోరాహోరీ పోరు తర్వాత దాన్ని నిర్వీర్యం చెయ్యగలిగాడు భీకరాకారుడు. అదనుచూసి తలమీది మూడు కొమ్ములతో దాని గుండెల్లో బలంగా పొడిచాడు.

వికృతంగా కేకవేసి వెనక్కి పడిపోయింది శరభసాళ్వం. దాని ప్రాణాలు పోవడం, నిర్జీవ శరీరం అంతర్ధానమై పోవడం ఏకకాలంలో జరిగిపోయింది.

భీకరాకారుడి విజయానికి సంకేతంగా మంచుకోట సింహద్వారం దానంతటదే తెరుచుకుంది.

ఆ ద్వారం గుండా నడుస్తూ ఎదురైన మరో ద్వారాన్ని సమీపిస్తుండగానే ఫెళఫెళ శబ్దం, వికటాట్టహాసంతో పాటు ఇరవై అడుగుల రాక్షసాకారం ప్రత్యక్షమైంది.

వాడు లేలిహానుడనే రాక్షసుడు. శరీరమంతా ముళ్లవంటి ఎర్రని రోమాలు నిప్పులవలె మండుతూ పొగలు చిమ్ముతున్నాయి. మూడేసి అడుగుల పొడవైన కోరలు మొనలుతేలి వున్నాయి. గుహలాంటి నోరు, కళ్ళలోంచి విషపుటావిరులు చిమ్ముతున్నాయి.

ద్వారానికడ్డు నిలిచి వికృతంగా నోరు

తెరిచాడు.

వాడి పేరుకు తగ్గట్టుగా వాడి నోట్లోంచి విశాలమైన పొడుగాటి నాలుక తాడులా సాగుతూ భీకరాకారుడికేసి రాసాగింది. లిప్తకాలంలోనే నాలుక చివరిభాగం భీకరాకారుడి పాదాల క్రిందికి చేరుకుని అతన్తోబాటు తిరిగి లేలిహానుడి నోటికేసి ప్రయాణించసాగింది.

వాడి నోట్లో పడితే బ్రతికి బయటపడడం అసంభవం అనుకున్నాడు భీకరాకారుడు. తీరా నోటివద్దకి వెళ్ళేసరికి నాలుకపైనుండి గెంతి ఊయలలా త్రాళ్ళకి మల్లే లేలిహానుడి కోరలు పట్టుకొని వ్రేలాడి కిందికి దూకాడు భీకరాకారుడు.

క్రింద మంచు పొడి దట్టంగా వుండడంతో భౌతికంగా గాయపడలేదు భీకరాకారుడు.

లేలిహానుడు మళ్ళీ నాలుకచాచాడు.

...వాడి పట్టు వదల్లేదు.

భీకరాకారుడు జాగ్రత్త వీడలేదు. పైకి వెళ్ళిన ప్రతిసారీ వాడి ఎడమకోరపై శక్తికొలదీ గుద్దుతున్నాడు.

అలా ఎన్నో పర్యాయాలు జరిగాక భీకరాకారుడి ప్రయత్నం ఫలించింది. లేలిహానుడి ఎడమకోర విరిగి క్రింద పడిపోయింది. అంతే!

భయంకరమైన ఆర్తనాదం చేశాడు లేలిహానుడు. దిక్కులు పిక్కటిల్లే శబ్దాలతో వాడి భారీ శరీరం తునాతునకలై పోయింది. నేలను తాకిన మరులిప్తలో ఆ ఖండాలన్నీ చెల్లాచెదురుగా ఎనిమిది దిక్కులకూ ఎగిరిపోయాయి.


రెండవ ద్వారం తెరుచుకుంది.

మూడవ ద్వారం వద్దకెళ్ళేసరికి 'చపలచిత్తు'డనే కొండచిలువను మించినపాముకటి భీకరాకారునిపై పడింది!

* * *

విశాలమైన ఆ గది మంచు కోటలో సరిగ్గా మధ్యభాగంలో వుంది. ఆ గదిలో మంచు చిహ్నాలేవీ కానరావడంలేదు. గది గోడలకి వివిధ జంతుపక్షి ముఖాలు, వికృత రాక్షస ముఖాలు మలచబడి వున్నాయి.

ఉత్తర ముఖంగా గది మధ్యభాగంలో నిలువెత్తు 'కపాల కంకిణి' విగ్రహం భీకరంగా కన్పిస్తోంది. ఇరవై చేతులు,



## దుమ్ము

"ఆ బీరువా మీద, కిటికీల్లోనా ఎంత దుమ్ముందో చూడు. నాలుగు వారాలుగా పేరుకుపోయిందది. తుడవడంలేదేం" అంది వరలక్ష్మి పని మనిషితో.

"నే పన్లో చేరి రెండు వారాలే అయింది.

నే రాక ముందు పేరుకుపోయిన దుమ్ము, ధూళితో నాకు సంబంధంలేదు. యిష్టమయితే చేయించుకోండి, లేకపోతే మానేయండి" స్టయిల్‌గా జవాబిచ్చింది పని మనిషి.

—శ్రీ శారద (అమలాపురం)

ఖరవైకాళ్ళు, సర్పబాణ, శూల త్రిశూల శంఖ చక్ర గదా ఖడ్గ డమరు కాగ్నిధమః పాశముసల ఖట్వాంగ పాశ దండ తోమర వ జ్రాయుధాంకుశాలు అను పంతొమ్మిది చేతుల్లోనూ ధరించి కుడి చేతిని అభయహస్తంగా కలిగివుంది.

పాదాల చెంత రక్తమాంసాది నైవేద్యాలతో బాటు గుగ్గిలధూపం అమర్చబడి ఉంది.

ఆమె కెదురుగా నేలపై అగ్నిగుండం మండుతోంది. ఎర్రని మంటలు వాల్కాలు చాస్తున్నాయి. దక్షిణ ముఖుడై ఎర్రబడ్డ కళ్ళతో కుండం ముందు కూర్చుని వున్నాడు నేత్రానందుడు!

"ఓం కపాల కింకిణై నమః ఓం హ్రాం హ్రీం హ్రూం హ్రైం కపాల కింకిణ్యాయి స్వాహా" అంటూ చెంతనే వున్న పళ్ళెంలోని గుగ్గిలాన్ని కుండంలోకి గుప్పుతున్నాడు.

"హే చండిచండి! మహాకాళీ! అరి భీకర కరాళ కపాల కింకిణీ! ప్రసన్న ప్రసన్న! ఆదర్శయ! ఆదర్శయ! వశమానయ! వ శమానయ! మమ శత్రూన్ మారయ! మారయ!! ఉచ్చాటయ! ఉచ్చాటయ! విద్వేషయ! విద్వేషయ... మమ హృదయం ధై ర్యేన పూరయ పూరయ! మమ ద్వేషిణః ఖడ్గేన ఛిందిఛింది!! శూలేన భింది భింది!! పాశయ బద్ధయ! బంధయ! బంధయ!! ముసలేన మారయ! మారయ!! ప్రత్యక్షం కురుకురు!! తవ సాక్షాత్కారం వీక్షయ వీక్షయం!! ఓం క్లీం క్లోం క్ష్రాం క్షాం ఐం కపాల కింకిణీ ప్రసీద ప్రసీద!!" అంటూ పూనకం వచ్చినవాడిలా వూగిపోతున్నాడు నేత్రానందుడు. దోసిళ్ళతో గుగ్గిల ధూపం వేస్తూ మాతృప్రసన్నం కోసం విగ్రహం వైపు చూస్తున్నాడు. ఉరిమి చూస్తున్నాడు. ఉగ్రంగా చూస్తున్నాడు. మళ్ళీమళ్ళీ జపిస్తున్నాడు.

విగ్రహంలో ఎలాంటి చలనమూ చైతన్యమూ కన్పించలేదు. కాసేపా గదిలో స్మశాన గాంభీర్యం చోటు చేసుకుంది. నిశ్శబ్దం విలయ తాండవం చేసింది.

"హే తల్లీ! కపాల కింకిణీ!! ఏల పలకవు? ఏల సాక్షాత్కరించవు? పరిహసిస్తున్నావా? పరామర్శించవా?" ఆవేశంతో నిలువెల్లా కంపించిపోతూ గర్జించాడు నేత్రానందుడు.

జవాబుగా భూతప్రేత పిశాచాదులన్నీ కీచుగా కేకలు పెట్టసాగాయి.

"ఏమిటది? ఏమైంది? ఎందుకలా గొంతులు చించుకుంటున్నారు?" అసహనంగా ప్రశ్నించాడు నేత్రానందుడు.

"ఇన్నాళ్ళకు మాకు స్వేచ్ఛ లభించబోతోంది. హాయిగా ఒళ్ళు విరుచు కుంటున్నాము.." ఆనందంగా పిల్లిమొగ్గలు వేస్తూ అందో పిల్లపిశాచం.

"ఎవడు? ఎవడే నీకు స్వేచ్ఛ ప్రసాదించింది?" వెటకారంగా అన్నాడు నేత్రానందుడు.

"ఇలారా... నేను చెబుతాను" అన్న శబ్దం వినిపించి కలవరపాటుగా అటుకేసి నడిచాడు నేత్రానందుడు.

నడుం కింది భాగం మానవాకారం. పైభాగంలో మెడవరకూ వృషభాకారం. తల మాత్రం కుక్కతల. ఆ శక్తిపేరు

శునకముఖుడు!!

"అభేద్యమైన నీ మంచుకోటలో శత్రు ప్రవేశం జరిగింది. మంచుకోట రహస్యం రాకుమారిక్కూడా దాదాపు తెలిసిపోయింది..."

అదిరిపడ్డాడు నేత్రానందుడు.

"అంతేకాదు. చపలచిత్తుడితో భీకర పోరుసల్పి అతన్ని చంపేశాడు అసలు నేత్రానందుడు. ఇక నువ్వు హస్తాక్షుడిగా రూపుదాల్చక తప్పదు!!" హేళనగా నవ్వాడు శునకముఖుడు.

"ఆపు నీ అధిక ప్రసంగం! చపలచిత్తుడు నా భృత్యుడు!"

"అది నీ భ్రమ!!... చపల చిత్తుడు నాగరాజైన వాసుకి కొలువులో ఉన్నతోద్యోగి. ఒకనాడు వాసుకి ఆగ్రహావేశాలకు గురై మందబుద్ధిగల నల్లనిపాముగా ఈ ప్రాంతానికి విసిరి వేయబడ్డాడు. భుక్తికోసం ఈమంచుకోట పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ నీకంటబడి నీ భృతుడయ్యాడు.

"విస్పార్థుడైన తాత్కాలిక వికృతరూపిడి చేతి మరణంతో శాపవిముక్తుడై తన పూర్వపు శక్తుల్ని తిరిగి సంతరించుకున్నాడు. ఆ కృతజ్ఞతతో నీ శత్రువుని ఒక్క వరం కోరుకునే అవకాశం ఇచ్చాడు. నీకు సహాయం చేస్తోన్న మమ్మల్నందరినీ నిర్వీర్యం చెయ్యవలసిందిగా కోరాడు నేత్రానందుడు. ఆ వరం అతనికి లభించింది."

"ఇక మాకు సెలవు... ..."

శునకముఖుడు, అతని పక్కనే మాయాదర్పణంగా పనిచేస్తున్న 'వాయసముఖుడు' అనే మరో శక్తితోసహా ఆ గదిగోడలకున్న జంతుపక్షి రాక్షస శిరస్సులన్నీ ఒకసారిగా మాయమయ్యాయి.

కపాల కింకిణీ విగ్రహం, ఇంతవరకూ నేత్రానందుడిగా వ్యవహరించిన హస్తాక్షుడు — ఇద్దరే మిగిలారు.

హస్తాక్షుడికి మతిపోయింది. ఆగ్రవేశాలతో చిందులు త్రొక్కాడు. తలత్రిప్పి చూసేసరికి భీకరాకారుడు



## మార్కోస్‌మనీ

ఫిలిప్పీన్స్‌ను పీల్చి పిప్పిచేసిన మార్కోస్‌ను పదవీ భ్రష్టుడ్ని చేసి ఆక్వినో ఆ దేశాధ్యక్షురాలు కావడం మనకందరకూ తెలిసిన విషయమే! అతడు పదవిలో ఉన్న సమయంలో 13 స్విస్ బ్యాంక్‌లలో 830 మిలియన్ డాలర్లు (సుమారు 1037 కోట్ల రూపాయలు) దాచాడని ఆ దేశ ప్రభుత్వ ప్రకటన చెప్తోంది.

దీనికితోడు మరో రెండువేల కోట్ల రూపాయల విలువచేసే భవనాలు, బంగారం కూడా అతడు అక్రమంగా సంపాదించాడట! అంటే ఓ దేశానికి అధ్యక్షుడిగా చేస్తే ఇంత డబ్బు సంపాదించవచ్చు నన్నమాట—

—జూపిటర్

(అసలు నేత్రానందుడు) హేళనాపూర్వక చిరునవ్వుతో నిలబడివున్నాడు.

దయామిత్ర మహర్షి, చంద్రపాల మహారాజు, రాకుమారి వైజయంతి కూడ అప్పుడే అక్కడికి వచ్చారు.

"... నువ్వా?!..." పళ్ళు పటపట కొరికాడు హస్త్రాక్షుడు. నేత్రానందుడ్ని చూస్తూ "ఆనాడు నీ ప్రాణాలు తియ్యక పోవడమే నేను చేసిన పొరబాటు. దాన్ని ఇప్పుడు దిద్దుకుంటాను రా..." అంటూ చేతిలో గండ్రగొడ్డలిని బోలిన ఆయుధాన్ని సృష్టించుకున్నాడు. ఆ ఆయుధంతోపాటు హస్త్రాక్షుడికి సహజరూపం వచ్చేసింది.

ఫలితంగా భీకరాకారుడు — అసలు నేత్రానందుడు తన సహజరూపాన్ని పొందాడు. నాగరాజైన వాసుకిని స్మరించుకున్నాడు. అతని చేతిలో కూడా ఆయుధం ప్రత్యక్షమైంది.

ఇద్దరూ కలియబడ్డారు.

రాకుమారి అప్రతిభురాలైంది.

* * *

"నాయనా నేత్రానందా! ఈ విధమైన పోరుతో నువ్వు హస్త్రాక్షుడ్ని గెలవలేవు. వాడి కుడి అరచేతిలో ఒక నేత్రమున్నది. దాన్ని ఛేదించు..." బిగ్గరగా అరిచాడు దయామిత్ర మహర్షి.

"మహర్షీ!" అయోమయంగా అన్నది రాకుమారి. "ఇదేమిటి? పోటీల్లో నెగ్గిన వాడు హస్త్రాక్షుడా? ఉద్యానవనంలో నాకు కన్పించిన భీకరాకారుడు నేత్రానందుడా? నాకు అయోమయంగా వుంది!"

మహర్షి చిరునవ్వుతో తలూపి చెప్పడం ప్రారంభించాడు.

"... హస్త్రాక్షుడు భీకర మాంత్రికుడు. వాడి నివాసం ఇదే. మంచుకోట! అనేక క్షుద్రదేవతల్ని కైవసం చేసుకున్న వీడు చివరగా కపాల కింకిణీని ప్రసన్నం చేసుకోవాలను కున్నాడు. అందుకు తన వంటి మంత్ర సంపన్నుడైన మాంత్రికుడ్నిగానీ సకల సద్గుణ సంపన్నురాలు, సకల విద్యా కోవిదురాలు అయిన ఉత్తమజాతి కన్నెపిల్లని గానీ బలివ్వాలి"

ఆ మాటలువిని ఎండుటాకులా వణికిపోయింది వైజయంతీదేవి.

"... అంతే కాదు. ఆ కన్నెపిల్లని వలచి వలపించుకోవాలి. దేవి సన్నిధిలోనే మంగళ సూత్రధారణ, ఆ వెంటనే బలి అమలు చెయ్యాలి"

"శునక ముఖుడి ద్వారా నీ గురించి విని వాయసముఖిడి ద్వారా నీ రూప లావణ్యాలు చూసి పావుగా నిన్నే ఎన్నుకున్నాడు.

"... ఇక్కడ నా గురుదేవులు సూక్ష్మశ్రవణ మహర్షి వద్ద విద్యాభ్యాసం ముగించుకొని తన స్వస్థలమైన సువర్ణపురికి వెడుతోన్న నేత్రానందుడు నీ రాజధానీ నగరమైన వ్యాఘ్రపురికి పొరుగూరైన ధర్మపురిలో బసచేసి మరోరోజు జరుగనున్న పోటీ వివరాలు విని పాల్గొనదలిచాడు.

ఈలోగా హస్త్రాక్షుడు శునక వాయసముఖుల సాయంతో నేత్రానందుని వివరాలు కూడ తెలుసుకున్నాడు. వాడికో

చిలిపి దుర్బిద్ధి పుట్టింది. తన మంత్రశక్తితో ధర్మపురికి వ్యాఘ్రపురికి మధ్యమన్న చిట్టడవిలో నేత్రానందునికి అడ్డుతగిలి — అతడి రూప కంఠస్వర మేధాసంపత్తులను దోచుకొని స్వార్థంతో భీకర వికృతరూపుడుగా మార్చేశాడు. ఆ రూపాన్ని చూసి నువ్వు ఉద్యానవనంలో మూర్ఛపోయావు.

నేత్రానందుడు నన్ను కలిశాడు. నా గురువుకి శిష్యుడిగా సత్కార్యర్థిగా వచ్చిన అతన్ని చూచి జాలిపడి నా వంతుసాయమందించాను..."

మహర్షింకా ఏదో అనబోయేంతలో హస్తాక్షుడి దారుణమైన ఆర్తనాదం వినిపించింది. ఆ వైపునడిచారు.

"భళా నేత్రానందా! గెలుపు సాధించావు.." కుడి అరచేతిలోంచి రక్తం ధారగా ప్రవిస్తోండగా విలవిల లాడుతూ తన్నుకొని ప్రాణం వదిలిన హస్తాక్షుడ్ని చూస్తూ అన్నాడు దయామిత్ర మహర్షి. "నాయనా! కపాల కింకిణీ అంటే కపాలములను అందియలుగా ధరించునది అని అర్థం. హస్తాక్షుడి శిరస్సు ఖండించి కపాలం అంతర్భాగంగాగల ఆ శిరస్సును దేవి పాదానికి ధరింపజేయి..."

మహర్షి ఆజ్ఞ శిరసావహించాడు నేత్రానందుడు. మరు లిప్తలోనే భూనభోంతరాళాలు దద్దరిల్లేలా భయంకరమైన శబ్దాలతో మంచుకోట కంపించసాగింది. కళ్ళు మిరుమిట్లు గొలిపే వెలుగుల మధ్య కపాల కింకిణీ ప్రత్యక్షమైంది. అందరూ మోకరిల్లారు...

"... వత్సా... నన్ను వశం చేసుకుని ఎదురులేని శక్తిగా విజృంభించి విశాల విశ్వంపై బడాలనేస్వార్థంతో హస్తాక్షుడు నాశనమయ్యాడు. పరోపకార చింతనతో నువ్వు లోకకళ్యాణాన్ని సాధించావు. ఏదైనా వరం కోరుకో"

"నీ కరుణా కటాక్ష వీక్షణాలను మా రాజ్యంపై నిరంతరం వీక్షింపచెయ్యి తల్లీ!" భక్తిప్రముఖ్డై ప్రార్థించా డు నేత్రానందుడు.

"నిస్వార్థుడవని మరోసారి నిరూపించుకున్నావు. తథాస్తు. వైజయంతిని అర్ధాంగిగా స్వీకరించి కొంకణ రాజ్యప్రభువుగా నూరు సంవత్సరాలు ఆదర్శపాలన గావించి దంపతీ సమేతంగా శివసాయుజ్యం చేరుకో. సమస్త సన్మాంగళాని భవన్తు..." దేవి అంతర్ధానమై పోయింది విగ్రహంలోనహా.

అందరూ మంచుకోట బహిర్భాగానికి చేరుకున్నారు. పెద్ద శబ్దంతో మంచుకోట కూలిపోయింది.

మహర్షి మహిమతో అందరూ వ్యాఘ్రపురి చేరుకున్నారు. దయామిత్ర మహర్షి దగ్గరుండి వివాహ పట్టాభిషేక మహోత్సవాలు జరిపించి తన స్వస్థలానికి వెళ్ళిపోయారు.

నేత్రానంద మహారాజు కొంకణ రాజ్యాన్ని నేత్రానందకరంగా పరిపాలిస్తున్నాడు.